# దేవుడి మెడలో దండలు వేసి దీవెనలిమ్మని మొక్కాము

మా చిన్నమ్మ గారి పాప ఉదయ లక్ష్మి, సుమారు ఒక దశాబ్దం కింద, మూడో - నాలుగో తరగతి అనుకుంటా సరిగ్గా గుర్తు లేదు..పాఠశాల నుంచి వచ్చాక "హోం వర్కు" అని ఈ కింది పద్యం వల్లె వేస్తూ ఉండేది..ఎందుకో ఇప్పుడు గుర్తు వచ్చింది. అందుకని దాని చేత ఆ పద్య రూపం రాయించుకుని మీ ముందుకు తీసుకుని వచ్చాను. వీలుంటే మీ పిల్లలకి కూడా నేర్పించండి ఈ పద్యం. ఈ పద్య రచయిత ఎవరో కానీ ఆయన ఇందులో ప్రకృతి సమస్తం ఇమిడ్చేశారు.

గల గల గల గల సవ్వడితో
కిల కిల కిల కిల నవ్వులతో
గబ గబ గబ గబ పోయాము
బిర బిర బిర బిర నడిచాము
డమ డమ డమ డమ డమరువు మెరిసెను
సుడి వడి వడి వడి గాలులు వీసెను
ఫెళ ఫెళ ఫెళ ఫెళ ఉరుములు ఉరిమెను
తళ తళ తళ తళ మెరుపులు మెరిసెను
చిట పట చిట పట చినుకులు కురిసెను
జల జల జల జల ఏరులు పారెను
ఘుమ ఘుమ ఘుమ ఘుమ పూవులు పిరిసెను
వడి వడి వడి వడి పూలు కోసుకుని
చక చక చక చక మాల కట్టుకుని
బిల బిల బిల బిల గుడికి వెళ్ళాము
దేవుడి మెడలో దండలు వేసి
దీవెనలిమ్మని మొక్కాము.


మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org
PDF created with pdfFactory trial version www.pdffactory.com